ప్రజాశక్తి
ప్రతి అక్షరం ప్రజల పక్షం

# రూ. 5 లకే శానిటరి నాప్‌కిన్



**ప్రజాశక్తి తిరుపతి(మంగళం):** మహిళలు నెలసరి రుతు సమయంలో ఇంకా పాత పద్ధతులను ఆచరిస్తూ కొత్త వ్యాధులను కొని తెచ్చుకుంటున్నారని మెడికో అబ్రాడ్ సంస్థ డైరక్టర్ లావణ్య అభిప్రాయపడ్డారు. గురువారం స్థానిక ప్రసూతి ఆస్పత్రికి మెడికో అబ్రాడ్ సంస్థ ప్రతినిధులు, రుయా అబివృద్ధి కమిటీ సభ్యులు చిన్నబాబులతో కలసి శానిటరీ నాప్‌కిన్ వెండింగ్ మిషన్‌ను అందించారు. ఈ సందర్భంగా మెడికో అబ్రాడ్ సంస్థ డైరక్టర్ లావణ్య మాట్లాడుతూ నాప్‌కిన్‌పై అవగాహన లేనివారు అధికమన్నారు. తిరుపతి ప్రసూతి ఆసుపత్రిలో అబ్రాడ్ సంస్థ నాప్‌కిన్ వెండింగ్ మిషన్‌ను అందించడం చాలా అభినందనీయమన్నారు. అవసరమైన వారు ఐదు రుపాయల నాణేన్ని ఈ మిషన్‌లో వేసి నాప్‌కిన్ పొందవచ్చునన్నారు. ఈ కార్యాక్రమంలో గోమెల్ స్టేట్ మెడికల్ యూనివర్సిటీ వైస్ డీన్ ఇహర్‌పాల్ట్‌సౌ, మెడికో అబ్రాడ్ సంస్థ మేనేజింగ్ పార్టనర్ రాజరామ్, ఎస్వీ మెడికల్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ అశోక్ కుమార్ రెడ్డి, రుయా ఆర్‌ఎంఒ శ్రీహరి, ప్రసూతి ఆస్పత్రి ఇన్‌చార్జ్ పర్యవేక్షకురాలు భారతి పాల్గొన్నారు.

**Page No:- 3, Date: 22/06/2018, Friday, Chitoor Edition**